ప్రజాశక్తి

సోమవారం 2 జనవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

నగర 'వనం'పై నిర్లక్ష్యం

నగరవనం ముఖద్వారం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ నగర వనం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా చెంతనే ఉన్న నగర వనం ప్రజలకు ఉల్లాసాన్ని అందించలేని దుస్థితిలో ఉంది. దాదాపుగా పూర్తయిన నగర వనం ఏడున్నర ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి పంచాయతీ పరిధిలోని కొత్తూరు రిజర్వ్ ఫారెస్టో ఏర్పాటు చేసిన నగర వనం ప్రభుత్వ నిర్లక్ష్యంకు గురైంది. రోడ్డు వెంబడి ఉన్న నగర వరాన్ని చూస్తే అబ్బా అనిపిస్తుండగా, లోపలికి వెళ్లి చూస్తేగానీ, అది ఎంత అధ్వానంగా ఉందో అర్ధం అవుతుంది.

నగర ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉల్లాసాన్ని వినోదాన్ని ఆహ్వాదాన్ని పంచేందుకు గత టిడిపి ప్రభుత్వం నగర వనాలకు శ్రీకారం చుట్టింది. గోదావరి మహా పుష్కరాల సందర్భంగా విజయవాడ సమీపంలోని జక్కంపూడి గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో నగర వనంకు శంకుస్థాపన చేశారు. కొత్తూరు రిజర్వ్ ఫారెస్టో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నగర వనానికి 2015 జూలై 17న అప్పటి కేంద్ర పర్యావరణ, (మిగతా 6లో)

కోనేరు హంపికి ఘనస్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: గడచిన డిసెంబర్ 25 నుండి 30 వరకు కజికిస్తాన్ ఆల్మేట్టిలో జరిగిన ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ (రాపిడ్, బ్లీజ్) రజిత పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణి కోనేరు హంపికి ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం లభించింది. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం కార్యదర్శి కె.పి.రావు, రాష్ట్ర విలువిద్య సంఘం కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, రాష్ట్ర జూడో సంఘం సిఇఒ నామిశెట్టి వెంకట్, శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ సంఘం ప్రతినిధి ధనియాల నాగరాజు, హంపి తల్లిదండ్రులు కోనేరు అశోక్, లత భర్త అన్వేష్, ఆమె పుత్రిక, చెస్ సంఘం ప్రతినిధులు, శిక్షకులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో కేపీ రావు మాట్లాడుతూ క్రీడా ప్రతిభకు ప్రభుత్వం గుర్తింపు అవసరమన్నారు.

అండర్ -19 నుండి చెస్ క్రీడలో ఉన్నతమైన శిఖరాలకు చేరుకుంటూ భారత గడ్డ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేస్తున్న (మిగతా 6లో)

విజయవాడలో సిఐటియు కార్మిక చైతన్య యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం

సమగ్ర చట్టం చేయాలి

- కార్మిక చైతన్య యాత్రలో పలువురు సిఐటియు నేతలు
- విజయవాడ కార్మిక అడ్డాల్లో ర్యాలీలు, సభలు

ప్రజాశక్తి-విజయవాడ, వన్‌టౌన్, విజయవాడఅర్బన్

బిల్డింగ్, ముఠా, హమాలీ, తదితర అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలని, దీని అమలుపై సిఐటియు రాష్ట్ర మహాసభల్లో ప్రధాన అంశంగా చర్చించి, కార్యాచరణ రూపొందిస్తామని పలువురు సిఐటియు రాష్ట్రనేతలు పేర్కొన్నారు. ఈ నెల 2,3,4 భీమవరంలో జరుగుతున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభల విజయవంతం కోరుతూ కుప్పం నుంచి బయలు దేరిన 'కార్మిక చైతన్య యాత్ర' ఆదివారం విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లోని కార్మిక అడ్డాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతా వెంట సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా నేతలు, నగరంలోని మూడు సిటీల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉదయం రాణిగారితోట సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి బయలు దేరిన కార్మిక చైతన్య యాత్ర జీపు జాతా బెంజిసర్కిల్ సెంటర్‌లోని బిల్డింగ్ వర్క్స్ అడ్డా, అక్కడి నుంచి గవర్నర్‌పేటలోని ఆలీబేగ్ వీధిలోని హమాలీ వర్కర్స్ అడ్డా, కేదారేశ్వరపేటలోని మ్యాంగో మార్కెట్ కార్మికులు, వన్‌టౌన్‌లోని (మిగతా 6లో)

మార్కెట్లోకి మామిడి రసాలు

- కిలో రూ.140 • ముందుగా వచ్చిన కాపు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: మధురఫలం మామిడి మార్కెట్లోకి ముందస్తుగా వచ్చేసింది. విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామానికి చెందిన రైతు పామర్తి శ్రీనివాసరావుకు చెందిన తోటలో కాయలు ముందస్తుగా కాపుకు వచ్చాయి. కాయ మంచి సైజుకు రావటంతో కోసి మార్కెట్‌కు తరలిస్తున్నారు. మంచి ధర కూడా లభిస్తోంది. గత నాలుగు రోజులుగా మార్కెట్‌కు రసాలు వస్తున్నాయి. ప్రారంభ ధర కేజీ రూ.140 ధర వచ్చిందని రైతు శ్రీను తెలిపారు. ఆదివారం సాయంత్రం దాదాపు టన్నుకు పైగా కాయలను అన్నదాతలు మార్కెట్‌కు తరలించారు. పండ్ల రాజంగా మామిడికి ఎంతో పేరుంది. రుచి, నాణ్యతలో ఉమ్మడి కృష్ణాజిల్లా మామిడి పెట్టింది పేరు. ఈ ప్రాంతంలో పండిన మామిడి ఖండాంతరాలకు వెళ్లి అక్కడి వారికి తన రుచి చూపిస్తోంది. దీంతో ఎగుమతిదారులు వీటి కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. రైతుల నుంచి నాణ్యమైన బంగినపల్లి మామిడిని కొనుగోలు చేసి సింగపూర్, సౌత్ కొరియా, ఒమన్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఎగుమతికి పనికొచ్చేలా వీటి నాణ్యత ఉండటంతో రైతులకు మంచి ధర కూడా లభిస్తోంది. ఈ ఏడాది మామిడి సీజన్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఇప్పటికే మార్కెట్లోకి ముదురు కాపులో వచ్చిన చిన్న రసాలు, ఇతర రాష్ట్రాల నుంచి తోతాపురి కాయలు వచ్చేశాయి.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.జాషువా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ఇటీవలకాలంలో అనూహ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ జాగురూకతతో ఉండాలని కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.జాషువా చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నేరాల నిరోధానికి, శాంతిభద్రతల పర్యవేక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే..,

ప్రశ్న : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఏయే చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎలాంటి అల్లర్లు జరగకుండా కృషి చేస్తున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారిపై ఉక్కుపాదం మోపుతున్నాం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారి కదలికలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం.

ప్ర : జిల్లాలో క్రైం రేటు ఎలా ఉంది?

జ : 2021 కంటే 2022లో 17 శాతం క్రైమ్ రేట్ తగ్గింది. దానిని 2023లో ఇంకా

తగ్గించటానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాం.

ప్ర : సైబర్ నేరాల పరిస్థితి ఏమిటి?

జ : సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రజల అమాయకత్వాన్ని కొందరు మోసం చేయటం ద్వారా సొమ్ము చేసుకుంటున్నారు. 2021తో పోలిస్తే 2022లో 77 కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయి. నేరాల్లో సైబర్ నేరాల వాటానే అధికం. వైట్ కాలర్ నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నాం. మోసపూరిత లోన్ యాప్ భారిన అమాయక ప్రజలు పడకుండా చూస్తున్నాం. కారకులైన ఇతర రాష్ట్రాలకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తున్నాం. లోన్ యాప్‌లపైనా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలలో ధైర్యం నింపే కృషి కొనసాగుతోంది.

ప్ర : నేర నిరూపణ రేటు ఎలా ఉంది?

జ : కన్విక్షన్ రేటు (నేర నిరూపణ రేటు) 2021తో పోలిస్తే 2022లో పెరుగుదల నమోదైంది. దోషులకు త్వరగా శిక్ష పడేలా చేయడంలో జిల్లా పోలీసులు సఫలమయ్యారు. లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులను రాజీ చేయటంతో కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.

ప్ర: ఏయే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి?

జ : మహిళల పట్ల జరిగిన నేరాలు 2021లో 1133 కాగా 2022లో 1259 కేసులు నమోదయ్యాయి. బాలలపై లైంగిక నేరాలు 2021లో 100 కాగా (మిగతా 6లో)

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



రెడ్డిగూడెం మండలంలో నూతన పింఛన్లు అందిస్తున్న దృశ్యం

నూతన పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 11వ సచివా లయం 23, 24 వార్డుల నందు పెన్షన్ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఆయా సచివాలయాలలో పెన్షన్ లబ్ధిదారులకు పెరిగిన 2,750 రూపాయల మొత్తాన్ని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతి అని ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం మహిళల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పెన్షన్ దారులతో కేక్ కట్ చేయించి జగ్గయ్యపేట పట్టణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ సాదుపాటి రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు దువ్వల రామకష్ణ, కాశీ కిషోర్, చిరంజీవి, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** మాటతప్పని మడమతిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా 2750 రూపాయల పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ పాల్గొని పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో 6951 మంది లబ్ధిదారులు పెంచిన పెన్షన్ లు తీసుకుంటున్నారనీ రాబోయే రోజుల్లో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాది రాణి, పిఏసిఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000 రూపాయల ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడతల వారీగా పెంచుకుంటూ ప్రస్తుతం 2750 రూపాయలను అందిస్తున్నారని సర్పంచ్ పద్మ కుమారి పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పెంచిన పెన్షన్‌ను అలానే కొత్తగా మంజూరైన పెన్షన్ లను లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.శ్యాం బాబు ,ఉపసర్పంచ్ బాడిశ పాపారావు వార్డు సభ్యులు రెగండ్ల రాధ, బత్తుల పద్మ ,గుజ్జర్లపూడి రాంబాయి, చెని సునీత వేల్పుల మాధవి పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలోని కేతవీరుని పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని - వైయస్సార్ విలేజ్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన అభివద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వ భవనాల నిర్మాణంలో మరియు అభివద్ధి పనుల వేగవంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన గ్రామ సర్పంచ్ నెలకుదిటి శిరీష శివ నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, గ్రామ సర్పంచ్ నెలకుదిటి శిరీష, ఎంపిపి అరిగెల సుందరమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ -వైస్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు -గోనెల సీతారామయ్య, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు : మండల మార్పు వ్యతిరేకంగా మండలంలో వీరులపాడు గ్రామంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొన సాగుతున్నాయి. ఆదివారం రిలే నిరాహారదీక్షల్లో గ్రామానికి చెందిన వాసిరెడ్డి సీతారామకష్ణ, వట్టి కొండ రమేష్, చెరుకుపల్లి సుధాకర్, కొండవీటి వెంకటేశ్వరావు గొల్లమూడి వెంకటేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ శాసనసభ్యులు ,తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ నివాసాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలు, నియోజకవర్గంతో పాటు పలు జిల్లా నలుమూలల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధికారులు, అనధికారులు నూతన సంవత్సరం సందర్భంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేకులు,పుష్ప కుచ్చాలు, పుస్తకాలు పెన్నులు, మొక్కలతో వేలాదిమంది తరలు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు స్వగహం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ముఖ్యులు, నాయకులు , కార్యకర్తలు అభిమానులు నాగేశ్వరావుని కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.**ప్రజాశక్తి-కంచికచర్ల :** 2023 నూతన సంవత్సర వేడుకలు ఆదివారం కంచికచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు తర్వాత పట్టణంలో జాతీయ రహదారి పై యువకులు బైక్ లపై విన్యాసాలు చేస్తూ కేరింతలు కొట్టారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఆకాశంలోకి ఎగిరిన బాణాసంచా రంగురంగుల కాంతులు చిమ్మాయి. పలు కూడళ్లలో, ఇళ్ళ వద్ద కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు. కేక్ లు స్వీట్ లకు గిరాకీ పెరిగింది. మహిళలు ఇళ్ళ వాకోళ్ళలో రంగు రంగుల ముగ్గులు వేశారు ఆదివారం ఉదయాన్నే స్నేహితులు, మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ వైసిపి అద్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు కార్యాలయం లో కేక్ కటింగ్ చేశారు. పలు శాఖల అధికారులు నందిగామ లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలం లోని పరిటాల, కీసర, చెవిటికల్లు, మోగులూరు, గని ఆత్కూరు, తదితర గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి -తిరువూరు :** నూతన సంవత్సర వేడుకలు తిరువూరులో ఘనంగా జరిగాయి ప్రభుత్వ ప్ర యివేటు, పాఠశాల, కార్యాలయాల ఉద్యోగ, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు ఇలా ప్రతి ఒక్కరు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుకుంటూ అనం దంగా గడిపారు. తహశీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో నాగేశ్వరావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి, ఎంపీపీ గద్దల భారతి, ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పిటిసి యరమల రామచంద్రారెడ్డి లను, ఉద్యోగ, ఉపాధ్యాయులు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు తదితరులు కలిసి బొకె లు అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో వాడవాడల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ చర్చిలు, దేవాలయాలు, మసీదులలో ప్రజలందరూ ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు, యువకులు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి యువ నాయకుడు బొమ్మను కోటేశ్వరరావు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు- కార్యకర్తలతో కలిసి నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కి నియోజకవర్గ నలుమూలల నుండి కార్యకర్తలు- నాయకులు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వివిధ శాఖల అధికారులు కూడా ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు ని మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నందిగామ టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సౌమ్య కేక్ కటింగ్ చేశారు. నందిగామ జిడిఎంఎం ఇంజనీరింగ్ కాళాశాల వారు ఏర్పాటు చేసిన జర్నలిస్ట్ ల అత్మీయ సమావేశంలో జిడిఎంఎం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ జి.వి ప్రసాదరావును జర్నలిస్ట్ సంఘ నాయకులు పి.మీరాహుస్సేన్ ఖాన్,జిల్లా నాయకులు ఎవి నారయణ, ఎచూరి శ్రీనివాసరావు, తోట ప్రసాద్,పఠాన్ సైదాఖాన్, నాగేశ్వరరావు, ప్రజాశక్తి శ్రీనివాసరావు, కరిముల్లా, ముస్తాఫా సత్కరించారు.

జగ్గయ్యపేటలో...

నందిగామలో...

ఆల్ఫా సూపర్ మార్కెట్‌లో లక్కీడ్రా

- విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల లో ఆల్ఫా గ్రూప్ కు చెందిన సూపర్ మార్కెట్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి లక్కీ డ్రా తీశారు. నవంబర్ 10 వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు ఆల్ఫా సూపర్ మార్కెట్ లో కొనుగోలు చేసిన వినియోగదారులకు లక్కీ డ్రా కు ఎంపిక చేశారు..ఆల్ఫా గ్రూప్ యండీ షేక్ నిజామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక యస్ ఐ పివియస్ సుబ్రహ్మణ్యం, వైసిపి సీనియర్ నాయకుల కాలవ వాసుదేవరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వినియోగదారుల సమక్షంలో డ్రా తీశారు. మొదటగా యస్ఐ సుబ్రహ్మణ్యం డ్రా తీయగా వీరులపాడు మండలం అల్లూరు కు చెందిన శ్రీకర్ మొదటి బహుమతి గా వాషింగ్ మిషన్ దక్కించుకున్నారు. నరశింహారావు పాలెం గ్రామానికి చెందిన షేక్ మాలిన్, గూడెం మాధవరం గ్రామానికి చెందిన వసంతరావు ఇరువురు రెండో బహుమతి గా 32 అంగుళాల యల్ ఈ డీ టివి లక్కీ డ్రా లో గెలుచుకున్నారు. కంచికచర్ల, గని ఆత్కూరు తదితర గ్రామాలకు చెందిన మొత్తం 20 మంది వినియోగదారులు 6 రకాల ప్రైజు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆల్ఫా గ్రూప్ నిర్వాహకులు వినియోగదారులకు లక్కీ డ్రా లు నిర్వహిస్తూ ప్రోత్సహించటం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తా కోటేశ్వరరావు, చట్టి రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి : ఎంపిపి

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : రానున్న కాలంలో విజయవాడ రూరల్ గ్రామాల్లో రూ.1.50 కోట్లతో అభివద్ధి పనులు చేయనున్నట్లు ఎంపిపి చెన్ను ప్రస్సన్నకుమారి వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో అభివద్ధి పనులు చేసెందుకు ఇప్పటికే ప్రతిపాదనలు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి సభ్యులు సువర్ణరాజు , కొమ్మ కోట్లు, ఎంపిడిఓ భార్గవి, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామం లోని తూర్పు దళితవాడలో డప్పు కళా కారుడు ముళ్ల పాటి. బాబు, కాంతమ్మ దంపతుల సౌ జన్యం తో నూతన సంవ త్స రం సందర్భంగా ఆదివారం 60 మంది వద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వీరి మనుమరాలు ఇంటూరి. లక్ష్మి భారతి, అక్షర భారతి, దివ్య ప్రతాఫ్, ముళ్ల పాటి. వై ష్ణ వి, మనువడు వై వీక్ నారాయణల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఆటల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గ్రామస్థాయి ఆటలు పోటీలకు సంబంధిం చిన కరపత్రాలను శనివారం రాత్రి ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత 39 సంవత్సరాలుగా ఆటలు పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, నేటి యువత పేకాట, కోడిపందాలు, జూదం వంటి వాటి వైపు వెళ్లకుండా గ్రామాలలో ప్రజలందరూ ఐక్యంగా ఉండేందుకు ఈ గ్రామస్థాయి ఆటలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఆటలు 15వ తేదీ వరకు జరుగుతాయని, అనంతరం సంక్రాంతి పండగ సందర్భంగా 15వ తేదీ రాత్రి ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా కష్ణ, సోమోజు నాగమణి, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, బాలు, దంతాల వెంకటేశ్వర్లు, జుజ్జువరపు వెంకట్రావు, షేక్ మీరా సాహెబ్, జమలాపురం మహేష్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

పోటీలకు సంబంధించి కరపత్రాలను ఆవిషరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండఎస్ కళాశాల వాకర్స్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. కళాశాల ఆవరణలో జరిగిన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి వాకర్స్ అసోసియేషన్ జిల్లా గవర్నర్ రామలింగరాజు, అతిధులుగా హాజరు కాగా జిల్లా పాస్ట్ గవర్నర్ నూకల వెంకట సాంబశివరావు నూతన కార్యవర్గంతో ప్రమాణం చేయించారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, వేమూరి శ్రీరామ పూర్ణచంద్రరావు, కోశాధికారిగా వూర కిషోర్ తోపాటు మరో 19 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాల 4, 5 తరగతుల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, కళాశాల సెక్యూరిటీ సిబ్బందికి స్వెటర్లు అంద జేశారు. కళాశాలకు చెందిన పదిమంది కబడ్డీ ఆటగాళ్లకు నూక ల వెంకట సాంబశివరావు టీషర్టులు పంపిణీ చేశారు. పూర్వపు కార్యవర్గ సభ్యులు తిరు మలరావు, రాంబాబు, సత్యకిషోర్, పొగిరిరాము, కోటేశ్వరరావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

కొండలమ్మ దేవాలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి ని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించు కున్నారు. అనేక ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబళ్ళు తీర్చుకున్నట్లు ఆలయ కార్యవర్గ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. భక్తులకు ఏ విధమైన సౌకర్యాలు కలవకుండా దర్శనం చేసుకు నేందుకు ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి రమేష్

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం ఆకుల మన్నాడు గ్రామ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పెంచిన పెన్షన్ 2750 రూపాయలను ఆదివారం లబ్ధిదారులకు మంత్రి జోగి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకుడు జోగి రాజీవ్, మరియు గూడూరు మండల ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ 20 23 మండల అధ్యక్షురాలిగా కొల్లిపర్ర అనసూయమ్మ, కార్యదర్శిగా చిట్టూరి కామేశ్వరి, కోశాధికారిగా కుప్పి రావూరి మల్లేశ్వరి, ఉపాధ్యక్షులుగా కొత్త వెంకట కుటుంబరావు ఎంపికయ్యారు. వీరితో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మాజేటి రామచంద్రరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ కోశాధికారి ఐ ఎన్ వి సంతోష్ చక్రవర్తి పాల్గొన్నారు. క్లబ్ తరపున కే సి జి యఫ్ కు రెండు లక్షల 55వేవు అందజేసినట్లు తెలిపారు. ఐ ఫైవ్ యూత్ కు 2500 నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా నాయకులు, ప్రతినిధులు ,సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంకలోని శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో నిత్య అన్న ప్రసాద విత రణలో భాగంగా స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ సేవా కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. తెనాలి వాస్తవ్యులు మద్దు ఆనంద్ కుమార్, పూజిత దంపతులు, వారి కుమారుడు సహష్ణ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. చిన్న ,లంకమ్మ, రాణి,శేషు బాబు,దాతా తాలూకా గౌతమి, మహేష్ తదితరులు పాల్గొని సేవలందించారు.

ఎమ్మెల్యే పార్థసారథికి శుభాకాంక్షలు తెలుపుతున్న సిద్దిక్

పాత్రికేయుల సంఘ అధ్యక్షుడిగా నత్తా భూషణ్ ఎన్నిక

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి మండలం పాత్రికేయుల సంఘ అధ్యక్షుడిగా నత్తాభూషణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసెంబరు 31వ తేదీ సాయంత్రం పెదపారుపూడిలో పాత్రికేయులు సమావేశంలో పెదపారుపూడి మండల పాత్రికేయుల నూతన అధ్యక్షుడిగా నత్తా భూషణ్ కుమార్‌ను మండల పాత్రికేయ మిత్రు లు భూషణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన అధ్యక్షుడు భూషణ కుమారును అభినందించారు. పెదపారుపూడి ఎస్సై పల్ల నాగ కళ్యాణి, పోలీస్ సిబ్బంది భూషణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.

నత్తాభూషణ్ కుమార్‌ను అభినందిస్తున్న ఎస్ఐ, ఎఎస్ఐ

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో వి. వెంకట కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది వృద్ధులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పెనమలూరు : నూతన సంవత్సరం సందర్భంగా పెనమలూరు మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సిద్ధిక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసంవ త్సరం అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథికి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం శాసన మండలి సభ్యుడు, టీడీపి ఇంఛార్జి బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బచ్చుల అర్జునుడు కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని నూతన సంవత్సర వేడుకలు వీధి,వీధినా ఘనంగా నిర్వహించారు. ఆయా క్రైస్తవ సంఘాలలోని ఆయా దైవజనులు ప్రత్యేక ప్రార్థనలతో, పాటలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైన దేవాలయంలో మేజర్ వాసి బెనర్జీ జయప్రద కేకును కట్ చేశారు. అలాగే మండలంలోని మహేశ్వర పురం గ్రామంలో కెనడా బాప్టిస్ట్ మిషన్, ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ దైవజనులు చిలక బోసు బాబు ప్రత్యేక పాటలు, ప్రార్థనలు జరిగిన పిదప న్యూ ఇయర్ కేకును, అరుంధతి బంధు సంక్షేమ సేవ మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావుతో, చిన్నారులతో కలిసి న్యూ ఇయర్ కేకును కట్ చేసి క్రైస్తవ విశ్వాసులకు పంపిణీ చేశారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : శ్రీజగదంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్ను ఎమ్మెలే కేపీ సారథి ఆలయ పాలక మండలి చైర్మన్ చిందా వెంకట కుటుంబరాజు, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావుతో కలసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా సోమేశ్వరస్వామి దీవించాలన్నారు. ఆలయాలనికి వచ్చే భక్తుల కు ఏవిధమైన అసౌకర్యం కలుగ కుండా పాలక మండలి చర్యలు తీసుకుని మెరుగైన సేవలందించాలని సూచించారు. ఆలయ అధికారి సురేశ్బాబు, పాలకమండలి సభ్యు డు పారుపూడి కుచేలుడు, మరీదు అర్జునరావు, కమ్మ కార్పోరేషన్ చైర్మన్ తుమ్మల చ ంద్రశేఖర్, నగరపంచాయతీ వైస్ చైర్మన్ సోలెసురేశ్బబు, కౌన్సిలర్ గోన మధన్, వే ణుగోపాలస్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ లోయ చింతయ్య, అప్పారావు తదిత రులు పాల్గొన్నారు.

జూనియర్ ఘంటసాల చింతల మృతి

హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : గాన గాంధర్వుడు ఘంట సాలను మరిపించే విధంగా పాటలు పాడి మైమరిపించే జూనియర్ ఘంటసాల చింతల ఆంజనేయులు ఏ అంజన్ కుమార్ (73) ఆదివారం ఉదయం మరణించారు. గత నెల రోజులుగా అస్వస్థతకు గురై హాస్పటల్ లో చికిత్స పొందారు. అంజన్ కుమార్ హనుమాన్ శీతల కేంద్రంలో 40 సంవత్సరాల పాటు పనిచేసే మంచి పేరు తెచ్చుకున్నారు. స్వగ్రామం కానుమోలు అయినప్పటికీ గత 20 సంవత్సరాలుగా హనుమాన్ జంక్షన్ లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. రక్త కన్నీరు డ్రామాలో ఘంటసాల ను మరపించే విధంగా బ్యాక్ గ్రౌండ్ సాంగ్స్ పాడి ప్రేక్షకులను కన్నీరు పెట్టించేవారు. సోమవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పారామౌంట్ ఉద్యోగులకు కార్లు, బైకులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పారామౌంట్ అధినేత సురేష్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో శనివారం రాత్రి జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. అనంతరం ప్యారమౌంట్ ఇండస్ట్రీ నందు పనిచేసే సీనియర్ ఉద్యోగులకు 5 కార్లు, 45 బైకులను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు చేతుల మీదుగా ఉద్యోగులకు అందజేశారు అనంతరం నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యోగులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

ప్రజాసమస్యల వెలికితీతలో 'ప్రజాశక్తి' ముందంజ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నేటి పోటీ ప్రపంచంలో సైతం ప్రజాశక్తి వార్తలు, కథనాల రూపంలోనే కాకుండా ప్రత్యేక సంచికల రూపంలో సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేసేందుకు ముందుంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను, మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని ఉదయభాను, శ్రీరామ్ రాజగోపాల్ స్వగృహాల నందు వేరువేరుగా 2023 ప్రజాశక్తి కేలండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎలికి తీసి అధికారులకు, నాయకులకు చేరువేయటంలో నిజాలను నిగ్గు తీయటంలో ఆ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కథనాల రూపంలో చేరవేయటంలో ప్రజాశక్తి ముందుంటుందన్నారు. 2023 క్యాలెండర్ రంగురంగుల మల్టీకలర్‌లో తీసుకురావడం అభినందయకుమని, ప్రజాశక్తి పేపర్ ను ప్రజలు, అధికారులు, నాయకులు ఆదరించాలన్నారు. ప్రజాశక్తి కార్మిక, కర్షక పక్షపాత పత్రికని, నేటి పోటీ ప్రపంచంలో మిగిలిన పత్రికలతో పోటీగా వార్తలు, ప్రత్యేక కథనాలు, ప్రత్యేక సంచికలు తీసుకురావడంలో ప్రజాశక్తి తనకంటూ ముద్ర వేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ప్రజాశక్తి విలేఖరి జుజ్జువరపు వెంకటరావు, నందిగామ డివిజన్ ఇంచార్జ్ ఎం శ్రీనివాసరావు, ఎన్ఎస్పి సైదా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను, టిడిపి నాయకులు శ్రీరాంతాతయ్య

విమానాశ్రయంలో సిఐటియు జాతీయ నేతలకు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : సిఐటియు ఆలిండియా అధ్యక్షులు హేమలత, కార్యదర్శి తపన్ సేన్‌లకు ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. భీమవరంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర మహాసభల్లో పాల్గొనేందుకు ఢిల్లీ నుంచి విమానంలో వారు ఇక్కడకు వచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూప రాణి, కృష్ణా జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు, సిఐటియు గన్నవరం మండల నాయకులు బడుగు మరియదాసు, ఐలు నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కడవకొల్లు చినబాబు, సూరగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరరావు, రాజేశ్వరరావు తదితరులు స్వాగతం పలికారు.అనంతరం కారులో జాతీయ నాయకులు భీమవరం వెళ్లారు.

రాయల జ్ఞానానందను వైసిపిలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-వత్సవాయి : రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నట్లు వత్సవాయి వైస్ ఎంపీపీ కొలకపోగు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో రాయల జ్ఞానానందం వైయస్సార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్పు సామినేని ఉదయభాను పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాదెల రామారావు,గ్రామ పార్టీ అధ్యక్షులు రంగిశెట్టి ముక్తేశ్వ రావు వత్సవాయి మండల జడ్పీటీసీ ఏసపోగు దేవమణి, వత్సవాయి గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ వత్సవాయి మండల వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, గ్రామం వైస్ సర్పంచ్ చింతల ఏడుకొండలు, ఎంపీటీసీలు మిట్టుకొల అనురాధ నరేష్, గొలుసు రమాదేవి తిరుపతిరావు పాల్గొన్నారు

అన్నదానికి విరాళం

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : రామవరప్పాడు లో వెంచేసి ఉన్న శ్రీ వెంకమ్మ ఆలయం లో సంక్రాంతి జాతర మహోత్సవం లలో జరుగు అన్నదాన కార్యక్రమంనకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత పరిమి నరేంద్ర బాబు, సునంద దంపతులు రూ.1,70 లక్షలు విరాళం ప్రకటించారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో శనివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి లోకేశ్వరి,ధర్మ కర్తల మండలి అధ్యక్షులు బోయిన బాను ప్రదీప్ లకు అందజేశారు.

జెవివి డైరీ, కేలండర్ ఆవిష్కరణ

డైరీ, కేలండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -తిరువూరు : ప్రజలలో శాస్త్రీయ ఆలోచన పెంచడా నికి జనవిజ్ఞానవేదిక(జెవివి) చేస్తున్న కషి ఎంతో అభినందనీయమని ఎంపిడిఓ పి.వి.ఎస్.నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన జెవివి రూ పొందించిన డైరీ, కేలండర్లను ఆవి ష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమం లో జెవివి రాష్ట్ర చెకుముకి కన్వీనర్ ఎం.హరికష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, ప్రతినిధులు ఎం.రాంప్ర దీప్, కడిమి పాపారావు, కామాల శేష గిరి, సుదర్శన్, ఇషాక్, రమేష్, వెంకట స్వామి, పి.శీనయ్య తదితరులు పాల్గొ న్నారు.

సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఓగిరాల రామ కష్ణారావు, పిల్లోట్ల శ్రీనివాసరావులు సయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ అకాడమీలో శాస్త్రీయ నత్య శిక్షణ ప్రారంభించారు. నత్య నిపుణురాలు మధులత శిక్షణలో బాలలు ఆసక్తిగా తరగతుల్లో పాల్గొన్నారు. కూచిపూడి నత్య కళాశాల వారికి అనుబంధంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థలో వివిధ నత్య నిపుణుల ద్వారా ఆన్ లైన్

పర్యవేక్షణ వసతి ఏర్పాటు చేశారు. పలువురు పట్టణ ప్రముఖులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 'నాగార్జున' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి -తిరువూరు : విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో డిసెంబర్ 31 తేదీన జరిగిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో తి రువూరు నాగార్జున స్కూల్ కు చెందిన విద్యార్థిని వి.సువర్ణ ప్రథమ స్థానం సాధించింది. అండర్ 17 ఏజ్ గ్రూపులో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చిన తిరు వూరుకు మంచి పేరు తీసుకొచ్చిన సువర్ణను ఆదివారం నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి అభినందించి భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ లో ప్రిన్సిపాల్ కె.నరసింహా రావు, ఉపాధ్యాయులు సువర్ణను అభి నందించారు. నగర పంచాయతీ కార్యా లయంలో జరిగిన ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, పర సా సత్యనారాయణ, వైసిపి పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయ ణ, నాయకులు గత్తం నాగేశ్వరరావు, బండి అంజన్ కుమార్ పాల్గొన్నారు.

కేజీబీవీలో నాడు-నేడు పనుల్లో అక్రమాలు

- లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం
- తూతూమంత్రంగా పనులు
- పనులపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-ఎ.కొండూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలుపరుస్తున్న నాడు నేడు పథకం కొందరు అధికారుల నిర్లక్ష్యం అవినీతి అక్రమాల కారణంగా ఎ.కొండూరు మండలంలో నీరుగారిపోయిందని బాలికల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి ఉన్నత పాఠశాలలుగా తీర్చిదిద్దాలనే దఢ సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగుతున్న నాడు నేడు పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నాణ్యత ప్రమాణాలు లోపించడమే కాకుండా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. సేకరించిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా ఎ. కొండూరు మండలం ఎ. కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరమ్మతులకు గాను నాడు నేడు పథకం ద్వారా మొదటి విడత లో రూ.42 లక్షలు నిధులు మంజూరుచేయగా పాఠశాలలో కనీసం 10 శాతం పనులు కూడా నిర్వహించకుండా నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని బాలికల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో డ్రైనేజీ, ఎలక్ట్రికల్,

టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, పనులను నిర్వహించకుండా అసంపూర్తి నిర్మాణంలో వదిలేసి బిల్లులు డ్రా చేశారని ఆరోపించారు. పాఠశాల కళాశాలలో చదువుకునే బాలికలకు మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడంతో ఇరుకు గదుల్లోనే విద్యనభ్యసిస్తున్నారు. నాడు నేడు పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత పంచాయతీరాజ్ అధికారులతో కుమ్మక్కై తమ ఇష్టానుసారంగా నాసిరకం పనులునిర్వహించే లక్షలాది రూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు.బాలికలకు టాయిలెట్ సౌకర్యంసక్రమంగా లేకపోవటమే కాకుండా, మరుగుదొడ్లలో వాడిన నీళ్లు బయటకు వెళ్లడం లేదని దీంతో మరుగుదొడ్లు కంపు కొడుతుండటంతో బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. పాఠశాలలో జరిగిన నాడు నేడు పనులపైఆడిట్ కు వచ్చినఅధికారులు కనీసం పనులను పర్యవేక్షించకుండానే బిల్లులు ఎలా డ్రా చేశారని బాలికల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించిన ఆశయాలను కొంతమంది అధికారులు నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ నీరు గారుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కేజీబీవీ లో జరిగిన నాడు నేడు పనులపై సమగ్ర విచారణ జరిపించి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన పాఠశాల ప్రిన్సిపాల్, స్పెషలాఫీసర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాలికల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

అలంకారప్రాయంగా దర్శనమిస్తున్న వాటర్ ట్యాపులు

బాలికలకు ప్రమాదభరితంగా మారిన ఐరన్ రాడ్లు

సందడిగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

నూతన సంవత్సర వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఆదివారంనాడు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద కేక్‌కటింగ్‌లు జరిగాయి. ప్రతిఒక్కరూ అందరికీ

గుడివాడ : 2023నూతన సంవత్సరం ప్రజలందరికీ శుభం కలగాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్, లూయిస్‌రాజు అన్నారు. శనివారం అర్ధరాత్రి నుండే ఆర్‌సిఎం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో

కొడాలి నానిని అభినందిస్తున్న అధికారులు

అవనిగడ్డలో కేకును కోస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరాజమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన నూతన సంరత్సర వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 12 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, చింతా రాకేష్, రవికాంత్‌లు, గుడ్‌మన్‌పేట విచారగురువు ఫాదర్ మందపాటి లూయిస్ రాజులు మాట్లాడారు. కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, బేజం సువర్ణరాజు, సభ్యులు సెబాస్టియన్, ఆంతోని, క్రీస్తురాజు, భాస్కర్, ఇంటి స్వామిదాస్, వి.జీవరత్నం పాల్గొన్నారు. స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు,

రావి వెంకటేశ్వరరావును అభినందిసున్న నాయకులు

పండ్లు పంపిణీచేస్తున్న ఉషారామ కళాశాల విద్యార్థులు

శ్రీనివాసా ఇండస్ట్రీ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబులు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమక్షంలో 2023 నూతన సంవత్సర కేక్‌ను నుగలాపు కట్‌చేసి శుభకాంక్షలు తెలిపారు. నుగలాపు సేవా సమితి సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం వెనిగండ్ల రాము రావిని కలసి ప్రతేక శుభాంకాంక్షలు తెలిపారు. పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు,వాసే మురళి, తెలుగుయువత అధ్యక్షుడు గోవాడ శివ, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, పోట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, పార్టీ నాయకులు దారపురెడ్డి మణేశ్వరరావు,యలమంచిలి సతీష్, ముళ్ళపూడి రమేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)ని ఆయన స్వగృహంలో వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు, స్వచ్ఛంధ సంస్థల చెందిన పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, వైకాపా నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక గుడ్‌మెన్‌పేటలోని ప్రదాన రహదారి వద్ద అన్ని సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను, భోజనల ఏర్పాటును కంచర్ల సుధకార్, అత్తాటి సాల్మన్, ఏసుపోగు బంగరయ్య, ప్రశాంత్‌తలు పారంభించారు. సవర్ణ, చిన్నా, సత్యానందం, మోషే పాల్గొన్నారు. స్థానిక గౌరీశంకరపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘ జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుత్తా చంటి, ఆదిమాంధ్ర సంఘం సభ్యులు బొడ్డు విల్సన్‌బాబు, మెండా కిరణ్, కారే జోషఫ్, వాసే మురళీ, కర్ర గబ్రేయేల్, బి.సువర్ణరాజు,డి.కోటిబాబు, కంచర్ల సుధకార్, వేల్పుల నాగబాబు, జోజిబాబు పాల్గొన్నారు. స్థానిక భాస్కర్ థియేటర్ ప్రాంగణంలోని మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్, టిడిపి నాయకులు పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి)కి ముస్లీం మైనార్టీలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

అవనిగడ్డ : పంచాయతీ పరిధిలోని కోటగిరి లంకలోని ఆర్‌సిఎం చర్చిలో ఏలూరు విచారణ గురువు చాకో అవనిగడ్డ, ఆర్.సి.యం చర్చి ఫాదర్ సురేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన చిన్నారులు ఏసుక్రీస్తు జీవిత విశేషాలు నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. సి బి సి ఎన్.సి పెంతుకోస్తు, బాప్టిస్ట్, పె లి దే ల్ఫియో, లెమన్ ఇవాంజికల్, హోసన్నా ప్రార్థన మందిరాల్లో కూడా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కార్యాలయం వద్ద భారీ కేకును రమేష్ బాబు తో కలిసి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు కేకును కట్ చేసి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రభుత్వ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరికి డిఎస్పి మహబూబ్ బాషా, అవనిగడ్డ, చల్లపల్లి సిఐలు జి.శ్రీనివాస్, బీబీ రవికుమార్‌లు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు పార్టీ నాయకులు ప్రముఖులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అవనిగడ్డ మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఎమ్మెల్యేలు కలిసి పుష్ప గుచ్చాలు పుస్తకాలు మొక్కలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు గోళ్ళ కృష్ణకుమారి, పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, మండల కో ఆప్షన్స్ సభ్యులు నజీర్ భాష, ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌కు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమెరికాకు చెందిన తానా మాజీ అధ్యక్షులు కూచిపట్ల ఆనంద్, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, మాజీ జడ్పిటిసిలు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, రచయితలు దివి ఝాన్సీ, సింహాద్రి పద్మ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్‌లో అధ్యక్ష కార్యదర్శులు అప్పికట్ల శ్రీనివాసరావు, పుట్టి శ్రీనివాసరావు, కోశాధికారి గరికపాటి వెంకట సాంబశివరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కోట సుబ్బారావు, గడ్డిపాటి సుధీర్, యర్రంశెట్టి సుబ్బారావు, సింహాద్రి జయరామ్, కళ్యాణ్, మునీశ్వరరావు, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

యుటిఎఫ్ డైరీని తోట్లవల్లూరు మండల ఎంపీపీ ఈడ్పుగంటి రాజా మణి ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆమె యుటిఎఫ్ నాయకులతో కలిసి

యుటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపిపి రోజామణి

ఆవిష్కరించారు. ఎంపీడీవో టి.స్వర్ణలత, క్యాలెండరు తహశీల్దార్ కట్టా వెంకట శివయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు మండలం యుటిఎఫ్ అధ్యక్షురాలు బి.హిమకుమారి, ప్రధాన కార్యదర్శి కుమారి ఎం.విజయశ్రీ, జిల్లా కార్యదర్శి అబ్దుల్ హబీబ్, జిల్లా కౌన్సిలర్ ఆర్.రామారావు, యు. టి. ఎఫ్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని నేరెళ్ల పాలెంలో 50 మంది వృద్ధ మహిళలకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్

వృద్ధులకు దుప్పట్లు పంపిణీచేస్తున్న శ్యామ్‌కిశోర్‌నాయుడు

కిషోర్ నాయుడు ఆర్థిక సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం ఆ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో శ్యామ్ కిషోర్ నాయుడు చేతుల మీదుగా వీటిని అందజేశారు. చలికాలమైనందున వృద్ధులు చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కోసమే దుప్పట్లు అందజేస్తున్నట్లు శ్యామ్ కిషోర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి వెంకటేశ్వరరావు, మోపిదేవి కోటేశ్వరరావు, అవనిగడ్డ సాంబశివరావు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, రవి, వాసు, సాయి ఫణీంధ్ర తదితరులు పాల్గొన్నారు

కండక్టర్లు, డ్రైవర్లకు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఏపీఎస్‌ఆర్టీసీ డిపోలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విధుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన డ్రైవర్లు కండక్టర్లకు అభినందన సభ నిర్వహించారు. డిపో మేనేజర్ కే.హనుమంతరావు ఆధ్వర్యంలో ఆదివారం డిపో కార్యాలయం వద్ద నిర్వహించారు. గతేడాది వివిధ అంశాల్లో మంచి ప్రవర్తన, ప్రయాణికులతో సత్సంబంధాలు, అత్యధికంగా ఆదాయం తీసుకురావడం, అధికంగా ఇంధనం పొదుపు చేయటం, మంచి హాజరు కలిగిన కండక్టర్లు, డ్రైవర్లను సన్మానించారు. బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్ జి.వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

ఆర్టీసీ సిబ్బందిని సత్కరిస్తున్న మేనేజర్, డిప్యూటీ మేనేజర్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కొడాలి

గుడివాడ : పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా పింఛన్లను లబ్ధిదారులకు కొడాలి నాని అందజేశారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ప్రతి కుటుంబం అనందంగా ఉండాలనే సిఎం జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. టిడిపి వారు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు నమ్మేసిత్థిలో లేరని ఆయన వ్యంగమైన మాటలతో విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ పి.జె.సంపత్‌కుమార్, రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, వైసీపి పట్టణధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, పాలడుగు రాంప్రసాద్, మదాసు వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజల కోసమే : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చ పెట్టడంలో ప్రజాశక్తి ముందు ఉందని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ఆదివారం గన్నవరం నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ప్రజాశక్తి గన్నవరం క్యాలెండర్‌ను ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పత్రికా రంగంలో ప్రజాశక్తిది విభిన్నమైన శైలి అన్నారు. పేద ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, కౌలుదారుల వాస్తవిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రత్యేక కథనాల ద్వారా తీసుకెళ్లటంలో కీలక భూమిక పోషిస్తోందన్నారు. తన తండ్రి వల్లభనేని రమేష్ సిపిఎం అభిమాని కావడంతో ఉన్నంతవరకు ప్రజాశక్తి పేపర్‌ను గ్రామంలోకి వచ్చేలా చేసి దానిలో ఉన్న విషయాలను చదివి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పేవారని గుర్తు చేశారు. అందుకే ఆ పత్రిక అంటే తనకు ఎంతో అభిమానముని పేర్కొన్నారు. ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజిబెత్ రాణి, కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, తెంపల్లి సర్పంచ్ కొలుసు శిరీష, మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, వైసిపి మండల అధ్యక్షులు పడమట సురేష్, మండల నాయకులు మేచినేని బాబు, వంశీ యూత్ నాయకులు ఓలుపల్లి మోహనరంగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న వల్లభనేని వంశీమోహన్

మొదటిపేజీ తరువాయి

కోనేరు హంపికి ఘనస్వాగతం

అర్జున్ పద్మశ్రీ అవార్డు గ్రహీత హంపికి ప్రభుత్వం నుండి సముచిత స్థానం లభించడం లేదని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం కార్యదర్శి కె.పి.రావు అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో క్రీడా నైపుణ్యం ప్రదర్శిస్తూ వర్ధమాన క్రీడాకారులలు ఆదర్శంగా నిలిచిన హంపికి స్వాగతం పలకడానికి క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు రకపోవడం విచారకరమన్నారు. భవిష్యత్తులో కూడా చెస్ క్రీడాకారులను గుర్తించే విషయంలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కె.పి.రావు కోరారు.

నగర'వనం'పై నిర్లక్ష్యం

అటవీశాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో రూ. 10 కోట్ల వ్యయంతో నగర వనాన్ని అభివద్ధి చేసి ప్రజలకు వినియోగంలోకి తెస్తామని అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత అదే ప్రభుత్వ హయాంలో రాజమహేంద్రవరం, గుంటూరు నగర వనాలు ప్రారంభోత్సవం చేసుకోగా, జక్కంపూడిలోని విజయవాడ నగర వనం ను మాత్రం పూర్తిస్థాయిలో అభివద్ధికి నోచుకోలేదు. అటవీశాఖ అధికారుల ప్రకారం 2019 ఎన్నికలకు ముందే దీనిని ప్రారంభించాలని భావించినప్పటికీ, అప్పటికి రూ.75 లక్షలకు మించి పనులు జరగకపోవడంతో ప్రారంభించలేదు. ఈలోగా ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారటంతో విజయవాడ నగరవనం పూర్తిస్థాయిలో నిర్లక్ష్యానికి గురైంది.

మూడేళ్లగా ఒక్క పనీ చేపట్టని సర్కార్

వైసీపీ అధికారంలోకి వచ్చాక మూడేళ్లలో ఒక్క పనీ జరగలేదు. ప్రతి జిల్లాకు ఒక నగర వనాన్ని ఏర్పాటు చేయాలనే గత ప్రభుత్వ ప్రతిపాదనలను వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్నా. విజయవాడ నగర వనం గురించి పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి. నగర వనంలో మూడు కిలోమీటర్ల పొడవునా వాకింగ్ ట్రాక్ ఉండటంతో ప్రస్తుతం ఉదయం వేళ సుమారు వంద మంది వరకు వాకింగు వస్తున్నారు. ట్రాక్ పక్కనే పెద్ద పొదలు మొలవడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయి. దీంతో చాలా మంది వాకింగ్‌కు వచ్చేందుకు భయపడుతున్నారు. ఎంతో కష్టపడి నిర్మించిన రెండు సైకింగ్ ట్రాక్‌లు ముళ్ల చెట్లతో నిండిపోయాయి.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మికి నగర కమిషనర్, అధికారులు, కార్పొరేటర్లు వేర్వేరుగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, పలువురు కార్పొరేటర్లు విడివిడిగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ కో-ఆప్‌రేటివ్ సొసైటీ పాలకవర్గం అధ్యక్షులు జి అజయ్‌కుమార్ కమిషనర్‌తో కేక్ కట్ చేయించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ నగర డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో పోతిన వెంకటమహేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీని రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆశయాలకు అనుగుణంగా పనిచేసే యువతరానికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పలు ప్రాంతాల్లో పెరిగిన నూతన పింఛన్లను పంపిణీ చేసి, సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పొటోకు పాలాభిషేకం చేశారు.

అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సత్యనారాయణపురం, చుట్టుగుంట, అజిత్ సింగ్ నగర్, ప్రకాష్ నగర్, వాంబేకాలనీలలో నూతన పింఛన్ల పంపిణీ జరిగింది. వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంఛార్జిలతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు.

సమగ్ర చట్టం చేయాలి

నెహ్రూ బొమ్మ సెంటర్‌లోని 'కార్మిక వాడల్లో చైతన్య యాత్ర జీపు జాతా ద్వారా ప్రచారం విస్తృతంగా జరిగింది. జాతా విజయవాడ నుంచి గన్నవరానికి బయలుదేరి వెళ్లింది. ఆయా సెంటర్లలో కార్మికులనుద్దేశించి అజయ్‌కుమార్ మాట్లాడారు. కార్మిక సంక్షేమాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలు, తగ్గిన పని దినాలు, వేతనాల కారణంగా ఆయా రంగాల్లో పని చేస్తున్న కార్మికవర్గం జీవితం కడు దయనీయంగా తయారయిందని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక సంక్షేమ చట్టాల సవరణల కారణంగా ఉన్న హక్కులు హరించిపోతున్నాయన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్ల పాలనా కాలంలో హమాలీ, బిల్డింగ్, ముఠా, ఆటో తదితర రంగాల్లోని కార్మికుల సంక్షేమం ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. నిత్యం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భీమవరంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభల్లో ప్రతినిధులు చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. 2023 పోరాటాల సంవత్సరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల కోసం తీసుకోవాల్సిన కర్తవ్యాలపై ఈమహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో నవరత్నాలు కార్మికవర్గానికి ఏ ఒక్కటీ అమలు కావడం లేదని విమర్శించారు. భీమవరంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంపద సృష్టికర్తలైన కార్మికవర్గం పాలకుల విధానాలతో అనేక రూపాల్లో మోసపోతున్నారన్నారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక చట్టాల సవరణలను నిలుపుదల చేయాలని వచ్చే ఏప్రిల్ మాసంలో ఛలో డిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు, డి.రమాదేవి కార్మికులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్‌శ్రీనివాస్, అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీల అధ్యక్ష, కార్యదర్శులు చౌదరి, కె దుర్గారావు, రాజు, ఇవి నారాయణ, ఎంవి సుధాకర్, ఎన్ కోటిబాబు, ముఠా వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం సీతారాములు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహారావు, సిటీ ఆటో వర్కర్స్ యూనియన్

గన్నవరంలో...

నగర కార్యదర్శి బి రూబెన్ కుమార్, షాపు ఎంప్లాయీస్ యూనియన్ నగర కార్యదర్శి వై సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌సిహెచ్ సుప్రజ, ఆయా రంగాల్లోని కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కార్మిక చైతన్య యాత్రకు వన్‌టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద సిఐటియు పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఈ.వి.నారాయణ, నాయకులు బోయి సత్యబాబు తదితరులు ఘన స్వాగతం పలికారు. జాతాకు సిఐటియు రాష్ట్ర నాయకులు పి.అజయ్‌కుమార్, అజయ్, రమాదేవి, సుబ్బరావమ్మ, ఓబులు, జిల్లా నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఎ. వెంకటేశ్వరరావు, సుప్రజ నాయకత్వం వహించారు.

ప్రజాశక్తి-గన్నవరం: మోడీ పాలనలో దేశంలోని 95 శాతం ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు మిగలగా ఐదు శాతం మంది గుత్త పెట్టుబడిదారులకు రూ.కోట్ల సంపద మిగిలిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్ విమర్శించారు. సోమవారం నుంచి భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జరుగుతున్న రాష్ట్ర ప్రచార జాత ఆదివారం గన్నవరం చేరుకుంది. సిఐటియు గన్నవరం మండల నాయకులు జాతకు విమానాశ్రయం మెయిన్ గేటు వద్ద జెండాలతో ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి బైక్ ర్యాలీగా గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ వరకు వచ్చారు. సెంటర్లో జరిగిన సభకు సిఐటియు గన్నవరం మండల కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తొలుత జాతకు స్వాగతం పలికిన వారిలో చౌటపల్లి రవి, మోటమర్రి నాగ బ్రహ్మాచారి, బడుగు మరియదాసు, పఠాన్ సర్దార్, కడవకొల్లు రామరాజు, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, ఆంజనేయులు, బెజవాడ తాతబ్బాయి తదితరులు ఉన్నారు. జాతకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు నాయకత్వం వహించారు.

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ: డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 8 టీములు పాల్గొన్నాయి. ఈ పోటీలను పౌర సంక్షేమ సంఘాల రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ క్రీడలు ఐక్యతకు సంకేతమని అన్నారు. దేహదారుడ్యాని పెంచుకునేందుకు ఉపయోగపడే సాధనం క్రీడలు అన్నారు. క్రీడాకారులు క్రీడలను అభ్యసించుట కొరకు తగినన్ని మైదానాలు లేక ఖాళీ స్థలాలలో ఊరికి చివర పొలమేరలు ఉన్న కాలువ గట్ల పక్కన ఆడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని అన్నారు. విద్యార్థులు, యువత, చెడు మార్గాలు అభ్యసించకుండా ఉండాలంటే క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని అన్నారు. క్రీడలకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వలన యువత గంజాయి స్టెరాయిడ్స్ తదితర మత్తు పదార్థాలకు లోనవుతున్నారని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ప్రాథమిక విద్య నుండే ప్రాథమిక పాఠశాలలోనే క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తే విద్యార్థుల యువత దష్టి క్రీడలపైనే ఉంటుందని తద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని ఇలాంటి చర్యలు తక్షణమే ప్రభుత్వాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితుల్లో డివైఎఫ్‌ఐ ప్రజా సంఘాలు నూతన సంవత్సరం పండుగల సందర్భాల్లో ఈ క్రీడా పోటీలు నిర్వహించటం చాలా సంతోషదాయకమని సంఘాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ అధ్యక్ష కార్యదర్శులు శివలింగేశ్వరరావు ఎస్.కె నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

2022లో 154 నమోదయ్యాయి. పోలీసులు ఇచ్చిన భరోసాతో మహిళలు, బాలలు ధైర్యంగా సమస్యలపై ఫిర్యాదు చేయటంతో కేసులు నమోదు సంఖ్యలో పెరుగుదల కనబడుతుంది. జిల్లాలో మహిళలు, బాలలపై నేరాల శాతం పెరిగినా ఈ కేటగిరీలో అత్యాచార కేసులు తగ్గాయి. గతంలో దిశా బీట్లు, పెట్రోలింగ్ 2796 ఉండగా 2022లో 3413 బీట్లకు పెంచాం.

ప్ర: సారా రహిత జిల్లాకు ఏ విధంగా కృషి జరుగుతోంది?

జ : జిల్లాలో నాటు సారాను సమూలంగా నిర్మూలించేందుకు ఆపరేషన్ పరివర్తన 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా మెరుపు దాడులు నిర్వహిస్తున్నాం. అవసరం మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాం. గ్రామాల్లో నాటు సారాని పూర్తిస్థాయిలో అదుపు చేయగలిగాం. నాటు సారా తయారు చేస్తూ కేసులు నమోదు చేసినప్పటికీ మార్పురాని ఐదుగురిపై పిడి యాక్ట్ కూడా అమలు పర్చాం. నాటు సారా తయారీ చేస్తున్న 57 కుటుంబాలకు చెందిన పాత నేరస్తులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాం.

ప్ర: మత్తు పదార్థాల నిరోధానికి ఏయే చర్యలు తీసుకుంటున్నారు?

జ : డ్రగ్స్ వ్యవహారాల్లో ఉక్కుపాదం మోపుతున్నాం. కేసుల సంఖ్య గణనీయంగా తగ్గాయి. కృష్ణాజిల్లాకు చెందిన 64 కేసుల్లో రూ 1 కోటి 9 లక్షల విలువ కలిగిన 4719 కిలోల గంజాయి ధ్వంసం చేశాం. 2022లో 30 కేసుల్లో 78 మందిని అదుపులోకి తీసుకుని 711 కిలోల గంజాయి సీజ్ చేశాం. ప్రోహిబిషన్‌కు సంబంధించి 280 కేసులు నమోదు కాగా 360 మందిని అదుపులోకి తీసుకున్నాం. 1,695 లీటర్లు నాటుసారా, 2 వాహనాలు సీజ్ చేశాం. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఆనవాళ్లు కనబడకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నాం.

ప్ర : రోడ్డు ప్రమాదాలను ఏ విధంగా నిరోధిస్తున్నారు?

జ : రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా పలు చర్యలు తీసుకుంటున్నాం. ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నిరోధిస్తున్నాం. మైనర్లు వాహనాలు నడపకుండా చర్యలు తీసుకుంటున్నాం. 2022లో 844 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో మరణం సంభవించిన ప్రమాదాలు 274 ఉన్నాయి. ప్రమాదాల్లో 291 మంది మరణించగా, 934 మంది క్షతగాత్రులు అయ్యారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పెంచి, ప్రమాదాలు నివారించేందుకు కృషి చేస్తున్నాం. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భారీగా 5274 కేసులు నమోదు చేసి రూ.89 లక్షలు జరిమానా విధించితటమే కాక మద్యం మత్తులో రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గించటానికి విశిష్ట కృషి చేశాం.

ప్ర : ప్రో యాక్టివ్ పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలో పోలీసు శాఖ తీసుకున్న ఉత్తమ ప్రణాళికలు ఏంటి?

జ : జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు నేరచరిత్ర కలిగిన రౌడీ షీటర్లపై నిఘా ఏర్పాటు చేసేందుకు వీలుగా సర్వైలేన్స్ ఆన్ షీట్ హోల్డర్స్, తాళం వేసి ఉన్న ఇళ్ళను దోపిడీని నియంత్రించడం కోసం సర్వైలన్స్ ఓవర్ ద లోక్‌అడ్ హౌసెస్, చొరబాటు దారులు సముద్ర తీరం వైపునుండి జిల్లాలోకి ప్రవేశించకుండా (కోస్టల్ విజిలెన్స్ ఎక్రోస్ ది సీ) సముద్ర తీరం వెంబడి నిరంతర నిఘా ఉంచుతున్నాం.

ప్ర : మహిళా పోలీసుల పాత్ర ఎలా ఉంది?

జ : జిల్లాలో ఉన్న 494 మంది సచివాలయం మహిళా పోలీసుల భాగస్వామ్యంతో జిల్లాలోని 641 గ్రామాలు, వార్డుల్లో ఉన్న 5,35,814 గృహాల్లో సమస్యలు డోర్ టు డోర్ సర్వే నిర్వహించటం వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం. డోర్ టు డోర్ సర్వేలో 1511 సమస్యలను గుర్తించి అందులో 1007ను సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని 5 కేసుల్లో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న ఇతర రాష్ట్రాలకు చెందిన 9 మందిని అరెస్ట్ చేశాం.

ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ, కృష్ణాజిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు (2వ పిలుపు)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయము, ఇంద్రకీలాద్రి, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా నందు అభివృద్ధి పనులకు రూ. 50.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

ఇట్లు, కార్యనిర్వాహక అధికారి

సేవల్లోనూ ముందంజ

ప్రజాశక్తి-గన్నవరం

ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోడ్ల ప్రక్కన పడుకొని ఉన్న నిరు పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీచేశారు. తేలప్రోలు, గన్నవరం రామవరప్పాడు, బెంజిసర్కిల్, వన్‌టౌన్, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లోని 300 మంది నిరుపేదలకు పంచి పెట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె. ఎస్.వి. ప్రసాద్ మాట్లాడారు. విద్యార్థులు నూతన సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం దుప్పట్లు పంపిణీచేస్తున్నామన్నారు. కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరక్టర్ డి.కె.రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ 2 వి.శ్రీహరిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

4న ఉచిత క్యాటరాక్ట్ స్క్రీనింగ్ టెస్ట్

విజయవాడ : అంధుల లిపి ప్రధాత లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఒన్‌టౌన్ బిఆర్‌పిరోడ్డులోని ఇస్లాంపేటలోని ఆయాన్ ఐ ఆసుపత్రిలో ఈనెల నాలుగో తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ ఉచిత క్యాటరాక్ట్ స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతాయని ఆసుపత్రి ఆప్టోమెట్రిస్ట్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. 40 ఏళ్ల పైబడి కళ్ల మసకతో స్పష్టంగా చూడలేని వారికి మాత్రమే శిబిరంలో ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో శుక్లాల నిర్ధారణ జరిగిన పేషెంట్లకు అత్యంత అధునాతన లేజర్ శస్త్ర చికిత్సలకు సర్జరీ తేదీని కూడా అప్పుడే ఖాయం చేస్తారని తెలిపారు. శస్త్ర చికిత్సల్లో విశేష రాయితీలు ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని రకాల ఆరోగ్య బీమా పథకాలపైనా శిబిరంలో అవగాహన ఉంటుందని వివరించారు. ఇంజక్షన్, కుట్లు లేకుండానే స్వల్ప వ్యవధిలో సునాయాసంగా శస్త్ర చికిత్సలు పూర్తవుతాయని వివరించారు. అత్యంత సురక్షితమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. శుక్లాల లేజర్ శస్త్ర చికిత్సకు హాజరయ్యేవారు సెల్ : 9885717773కు ఫోన్ చేయాలని కోరారు.

విజయోత్సవ కార్యక్రమం

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామంలో జూనియర్ అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. మాల మహానాడు అధ్యక్షులు గోవా గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహాత్మా పూలే, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మగౌరవం కోసం తమ పూర్వీకులు చేసిన గొప్ప యుద్ధ చరిత్రను నేటి తరానికి అందించి మహనీయులకు నివాళులర్పించేందుకు ఏటేటా జనవరి 1న ఈ విజయోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని భీమా కొరెగావు యుద్ధంలో పాల్గొని విజయం సాధించిన ప్రతి మెహర్ రెజిమెంట్ ఆర్మీ వీర సైనికులకు నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

సిపిఎం నాయకుడు చలపతిరావు మృతి

ప్రజాశక్తి - గుడివాడ

సిపిఎం సీనియర్ నాయకులు కేతన చలపతిరావు (82) గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందారు. ఆయన 1964కు ముందు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో నాయకుడిగా పని చేశారు. అనంతరం సిపిఎం చేరి పనిచేస్తున్నారు. ఆయన చౌటుపల్లి గ్రామంలోని బేదపీఠ్అవనద్స్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు అధ్యక్షుడిగా పనిచేశారు. శనివారం సిఐటియు రాష్ట్ర మహాసభల జాతా వచ్చిన సందర్భంగా కూడా అందులో పాల్గొన్నారు.

రాత్రి గుండెపోటు రావటంతో నాయకులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. చలపతిరావుకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. అనంతరం ఆయన స్వగ్రామమైన గుడివాడ రూరల్ మండలం మోటూరులోని స్వగృహానికి మతదేహాన్ని తరలించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణ కమిటీ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, కమిటీ సభ్యులు తమ్మిశెట్టి లక్ష్మణరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహారావు, బొంతు వెంకటేశ్వరరావు, ఐద్వా కార్యదర్శి రజిని, పార్టీ నాయకులు సిహెచ్ రేరాజు, సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, స్థానిక బాధ్యులు తుమ్మల రామచంద్రరావు, మోటూరు గ్రామ సొసైటీ అధ్యక్షులు ఇమ్మడి అశోక్ తదితరులు సంతాపం తెలిపారు.

జిల్లా అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

వేడుకల్లో అధికారులు, సిబ్బందికి కలెక్టర్ రంజిత్ బాషా సూచన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లా అభివృద్ధికి కలిసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష అధికారులతో అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బందితో కలిసి ఆదివారం జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛాలు

సిఎం వైఎస్ జగన్‌కు పూలబొకే అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌భాషా

అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు జగనన్న లేఔట్ల అభివృద్ధి, గృహ నిర్మాణం, రీ సర్వే, గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంతోపాటు గ్రామదర్శిని తదితర కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలుచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించటానికి కలిసి పని చేద్దామని తనను కలిసిన అధికారులతో అన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాధిత సింగ్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, ముడా విసి బి.శివ నారాయణ రెడ్డి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ,డి ఆర్ డి ఏ పిడి,పి ఎస్ ఆర్ ప్రసాద్, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ గీతాబాయి, ఏడి సర్వే గోపాల్ రాజ్, డీఎం సివిల్ సప్లై ఏ.శ్రీధర్, జడ్పీ సీఈవో జె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, డిఎస్ఓ వి పార్వతి, తదితర జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మీడియా ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సిఎంకు కలెక్టర్ శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ,కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తాడేపల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జాబ్ కేలండర్‌ను విడుదల చేయండి

విజయవాడ : ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని యూత్ ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎన్‌కె గైబువల్లి ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. నిరుద్యోగులకు మాటిచ్చిన విధంగా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండర్ విడుదల చేయాలని కోరారు. బటన్ నొక్కకుండానే రాష్ట్రంలోని వైసిపి పార్టీలోని రాజకీయ నిరుద్యోగులకు కేబినెట్ ర్యాంకు ఇచ్చి ప్రభుత్వ సలహాదారులుగా నియమించారని పేర్కొన్నారు. నిరుద్యోగులను గాలికొదిలేశారని పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో రాష్ట్రంలో దాదాపు 2,32,000 ఉద్యోగాలను ఖాళీగా వున్నాయని ప్రకటించారు. వాటిని ఏటేటా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించినా ఆచరణలో అమలు చేయటం లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచిచ నాలుగేళ్లు అవుతున్నా జనవరి ఒకటోతేదీన ఒక్కసారి కూడా జాబ్ కేలండర్ విడుదల చేయలేదని వివరించారు. ఒక్కసారి మాత్రం నామమాత్రంగా విడుదల చేశారని తెలిపారు. అందులో కూడా నామమాత్రంగా ఖాళీలను పకటించారని వివరించారు. 2023లోనైనా జాబ్ కేలండర్ విడుదల చేస్తారని నిరుద్యోగులంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ కేలండర్ బటన్‌ను ఈసారైన నొక్కుతారని వేచి చూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రస్తుతం ఖాళీగా వున్న ఉద్యోగాలు, ఇంకా కావాల్సిన ఉద్యోగ ఖాళీలను గుర్తించి అదేవిధంగా పార్లమెంటు సాక్షిగా స్వయంగా కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యాభై వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని ప్రకటించారని గుర్తుచేశారు.

అమెరికాలో ఎంఎస్‌కు చేయూతనిస్తా : ఆనంద్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

అమెరికాలో ఏర్పాటు చేసిన సిలికాన్ ఆంధ్ర యూనివర్శిటీలో మచిలీపట్నం పరిసర ప్రాంతంలో యువతకు ఎం.ఎస్. కోర్సులు కోసం చేయూత అందిస్తానని ప్రవాస భారతీయులు కూచిభొట్ల ఆనంద్ అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరం

యూనివర్శిటీ బ్రోచర్‌ను అందజేస్తున్న ఆనంద్ తదితరులు

పురస్కరించుకొని మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పుర ప్రముఖుల మేధావుల సంయుక్త సమావేశంలో కూచిభొట్ల ఆనంద మాట్లాడారు. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం అభివృద్ధికి నోచుకోకపోవటం బాధాకరమన్నారు. బందరు అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానన్నారు. నగర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కృషి చేయాలని కోరారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడమే తన ఉద్దేశ్యమన్నారు. కంప్యూటర్ ఉద్యోగాలు సాధించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమెరికాలో ఏర్పాటుచేసిన యూనివర్శిటీ ఆఫ్ సిలికాన్ ఆంధ్రకు అన్ని రకాల అనుమతులు మంజూరయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ప్రముఖ న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, జొన్నవిత్తుల మల్లికార్జున ప్రసాద్, బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ, మామిడి మురళీకృష్ణ, వేమూరి రామకృష్ణారావు, పి.వి. ఫణి కుమార్, నిమ్మ సత్య ప్రకాష్, సింగరాజు గోవర్ధనరావు, సామా లక్ష్మీ కాంతారావు, ఎన్నాద్రి జొన్నలగడ్డ కాంత్, జొన్నలగడ్డ హనుమకుమార్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, సింగరాజు కళ్యాణి, ఉపద్రష్ట శారద, జె ఉషా కాంతి, అన్నంభొట్ల బ్రహ్మానంద శాస్త్రి, చిట్టా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం : చలసాని

ప్రజాశక్తి-గన్నవరం

పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకొస్తున్నామని కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. స్థానిక విజయ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే, యూనియన్ డైరెక్టర్ డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా

కేకును కట్‌చేస్తున్న చలసాని ఆంజనేయులు

మూడేళ్ల క్రితం రూ.56 ఉన్న పాల సేకరణ ధరను దశల వారీగా రూ.78కు పెంచినట్లు చెప్పారు. కృష్ణా మిల్క్ యూనియన్ చరిత్రలోనే పాల సేకరణ ధరను తక్కువ వ్యవధిలో రూ.22 పెంచడం ఇదేప్రథమమన్నారు. అదే స్థాయిలో సంస్థ టర్నోవర్ కూడా రెట్టింపు స్థాయిలో పెరిగిందన్నారు. ఇదంతా యూనియన్ పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. వీరవల్లిలో అత్యాధునిక టెక్నాలజీతో పాల ఉత్పత్తుల తయారీ ప్లాంట్ కూడా అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. అనంతరం పాలసేకరణ ధరను పెంచిన ఛైర్మన్ చలసాని ఆంజనేయులును డైరెక్టర్లు , పాల సొసైటీల అధ్యక్షులు సత్కరించారు. యూనియన్ డైరెక్టర్లు పాలడుగు నాని, పలగాని కొండలరావు, టి.స్వర్ణకుమారి, ట్రస్ట్ సభ్యులు జె.కోటిరెడ్డి, పునుకొల్లు రత్నప్రసాద్, ఫీడ్ కమిటీ సభ్యులు కర్ర శివప్రసాద్, తుమ్మల రామారావు పాల్గొన్నారు.

అందరూ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఆదివారం న్యూ ఇయర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వైసీపీ యూత్ ఏర్పాటు చేసిన భారీ కేకును వంశీ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో, ఆర్థికంగా, పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాలకు చెందిన వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు పండ్లు తీసుకుని ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గర్భిణులకు ఉచిత పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

కూచిపూడిలో ఏర్పాటుచేసిన సిలికాన్ సంజీవిని ఆసుపత్రిలో దివిసీమలోని గర్భిణీ స్త్రీలకు గర్భిణీ నిర్ధారణ అయిన వెంటనే అన్ని పరీక్షలతో పాటు ఉచితంగా మందులు కాన్పులు చేయడం వరకు అన్ని ఉచితంగానే చేపడతాయని సిలికాన్ ఆంధ్ర వ్యవస్థాపకులు కూచిభట్ల ఆనంద్ తెలిపారు. అమెరికా నుండి అవనిగడ్డకు విచ్చేసిన ఆయన ఆదివారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు సిలికాన్ ఆంధ్ర సంజీవిని ఆసుపత్రిలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఒకే సమయంలో 200 మంది కూడా నార్మల్ డెలివరీ ఆపరేషన్ చేయడానికి అన్ని వసతులు ఉన్నాయన్నారు. ఈనెల 15వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆనంద్ కోరారు.

అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రముఖులు

సిఎం, గవర్నర్‌కు దుర్గమ్మ ప్రసాదం

ప్రజాశక్తి-వన్‌టౌన్: నూతన సంవత్సరం సందర్భంగా సిఎం నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డిని ఆదివారం దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఇఓ భ్రమరాంబతో పాటు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వైదిక కమిటీ సభ్యులు కలిసి వేద మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్‌కి అలాగే గవర్నర్ బిశ్వభూషణ్ భరిచందన్ దంపతులను కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, వస్త్రం, క్యాలండర్‌ను దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్. ఆలయ ఇఓ భ్రమరాంబలు అందజేశారు.

నూతన సంవత్సరం సందర్భంగా ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు ఆదివారం యాత్రికులు పోటెత్తారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా, రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కష్ణమోహన్ దంపతులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం అందజేశారు.

టెక్నో, ఈ స్పోర్ట్స్‌తో భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రీమియం స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెక్నో మొబైల్ అగ్రగామి ఈ-స్పోర్ట్స్ టోర్నమెంట్ నిర్వాహక సంస్థ జెట్ సింథసిస్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు సంస్థ ప్రతినిధి కుమార్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా నిర్వహించే వివిధ క్రీడా పోటీలకు తగిన విధంగా సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఆల్ ఆఫ్ డ్యూటీ మొబైల్ టోర్నమెంట్-2023ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేయనున్నట్లు తెలిపారు.

44వ డివిజన్‌లో పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్‌లు జగనన్న ప్రభుత్వం అందచేస్తుందని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. ఆదివారం లేబర్ కాలనీలోని కమిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో డివిజన్లో నూతనంగా పెన్షన్లు మంజూరైన వారికి రత్నకుమారి సంబంధిత పెన్షన్ నగదును అందజేశారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని న్యూ ఇయర్ కేకును రత్నకుమారి దుర్గారావు దంపతులు కట్ చేసి అవ్వ తాతలకు, పెన్షన్ దారులకు కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ డివిజన్లో మొత్తం 40 మందికి కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని వివరించారు. వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివద్ధి ధ్యేయంగా సీఎం జగనన్న పాలన కొనసాగుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాధాకష్ణ, జగదీష్, షరీఫ్, రాజశేఖర్, డ్వాక్రా గ్రూపు సీఈవో వనజ పాల్గొన్నారు.

భారాలకు వ్యతిరేకంగా పోరాడాలి

పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: డివైఎఫ్ఐ, ఐద్వా, పౌర సంక్షేమ సంఘం, ఆర్ వి ఎస్, సిఐటియు, కెవిపిస్, కాలనీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సింగ్‌నగర్‌లోని 58, 59, 60, 61,57, 63 డివిజన్లలో నూతన సంవత్సర వేడకలు శని, ఆదివారాల్లో ఘనంగా జరిగాయి. కృష్ణాహెూటల్ సెంటర్, ప్రకాష్‌నగర్ తదితర సెంటర్లలో పౌరసంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు కేక్ కట్ చేసి, నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలపై రోజు రోజుకు వివిధ రూపాల్లో భారాలు పెరిగిపోతున్నాయని, వీటికి వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గత ఏడాదంతా ప్రజలు బాధలు, కష్టాలు, బారాలు మోశారన్నారు. నేటికీ కూడా ప్రజలు కరోనా ప్రభావం నుండి ఇంకా కోలుకోలేదని అన్నారు. పనులు లేక, ఆదాయం లేవు ఖర్చులు పెరిగాయని ఆందోళనలు పెరిగాయని అన్నారు. మరో వైపున మత విద్వేష పూరిత కార్యక్రమాలు దేశంలో పెరిగిపోతున్నాయని అన్నారు. నూతన సంవత్సరం 2023లో ఈ కష్టాలు తొలగిపోవాలని, అందుకు ఐక్యంగా అన్ని తరగతుల ప్రజలు నిలబడాలని కోరారు.భారాలు లేని జీవనం సాగించాలంటే బారాలు మోపుతున్న పాలన వ్యవస్థ మారాలని, అందుకు ప్రజలందరూ కంకణదారులు కావాలని కోరారు.కుల మతాల విభేదాలు సష్టించే రాజకీయవ్యవస్థను పారద్రోలాలని మతసామరస్యాన్ని కాంక్షించే శక్తులను బలపరచాలని కోరారు. లౌకిక రాజ్యాంగ వ్యవస్థను పటిష్టపరచుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు శివ లింగేశ్వరరావు, ఎస్.కె నిజాముద్దీన్, ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి ఝాన్సీ రాణి, నాయకులు బి అమ్ములు, ఎస్.కె దేవి కుమారి, ఎస్ విజయలక్ష్మి, కుమారి,ఆర్ వి ఎస్ నాయకులు నిర్మల, సిఐటియు నాయకులు మురారి, టి శ్రీనివాస్, పి సాంబిరెడ్డి, ఎం నాగార్జున, కెవిపిఎస్ సెంట్రల్ సిటీ కార్యదర్శి చింతల శ్రీనివాస్,పౌర సంక్షేమ సంఘం నాయకులు బి రమణారావు, ఎ పున్నారావు, బొంగు రాంబాబు, ఎస్.కె పీరు సాహెబ్, పి ఎస్ ఎన్ మూర్తి, సుబ్బారావు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కృష్ణలంక 21, 22 డివిజన్లలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పుప్పాల కృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య, ఇతర సమస్యలపై నూతన సంవత్సరంలో డివైఎఫ్ఐ చేసే పోరాటాలకు యువతీ యువకులు సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ 22వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జె కొండ, బత్తుల ఉమామహేశ్వరరావు, ఇతర నాయకులు శివాజీ, కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న బాబూరావు

కృష్ణలంకలో...

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి ఆదర్శవంతమైన అధికారిగా పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు ఆయన మాతృమూర్తి ఎస్ పార్వతి ఆశీస్సులను అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆయన నివాసంలో తన మాతృమూర్తి పార్వతి, సిబ్బందితో కలిసి కేకు కట్ చేసి నూతన సంవత్సర వేడుకను జరుపుకున్నారు. కేక్ కట్ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ తన తల్లికి కేకు తినిపించి పాదభివందనం చేసి ఆమె ఆశీస్సులను అందుకున్నారు. ఆదర్శవంతమైన అధికారిగా మరింత పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అయ్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డివి రమణ, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌రావు, డిఆర్‌పిఆర్‌వో యు. సురేంద్రనాథ్, డిపిఆర్‌వో ఎస్.వి మోహన్‌రావు, డ్వామా పిడి జె. సునీత, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, డిఎస్‌వో పి. కోమలి పద్మ, కోపరేటివ్ ఆఫీసర్ సిహెచ్ శైలజ, సోషల్ వెల్ఫేర్ అధికారి బి.వి. విజయభారతి, డియంహెచ్‌వో యం సుహాసిని, పశుసంవర్ధక శాఖ జెడి కె.విద్యాసాగర్, మెడోనా మానసిక వికాలంగుల పాఠశాల విద్యార్థులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేరేడ్కో డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నిర్మాణ రంగ నిపుణుల సముహం నేరేడ్కో విజయవాడ విభాగ నుతన సంవత్సర డైరీని ఎస్‌బిఐ డిజిఎం కె.రంగరాజన్ ఆవిష్కరించారు. విజయవాడ బందరురోడ్డులోని ఒక హోటల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన డైరీని ఆవిష్కరించి నుతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్కో ఆంధ్రప్రదేశ్ సెక్రటరి ఎం.సీతారామయ్య, నేరేడ్కో సెంట్రల్ సలహాదారులు ముక్తియేశ్వరరావు, నేరేడ్కో విజయవాడ అధ్యక్షులు అమర్నాధ్, కార్యదర్శి హరిప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అస్త్ర అపార్టుమెంట్‌లో వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖః శాంతులతో విలసిల్లాలని కొత్తపేట సి.ఐ ఏ. సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. శనివారం అర్ధరాత్రి సివిఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని అస్త్ర అపార్ట్‌మెంట్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అస్త్ర అపార్ట్‌మెంట్ అధ్యక్ష, కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలు రకాల ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అస్త్ర అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేమినేని వెంకట రమణ, కార్యదర్శి బ్రహ్మానందం, కార్యవర్గ సభ్యులు మాస్టారు వెంకటేశ్వరరావు, బి. శ్రీనివాస్, వి. రవికుమార్, బి. నాగరాజు, వేముల సుబ్బారావు, పి. చినబాబు, గుడేల వెంకట రమణ పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: అర్హులైన పెన్షన్ లబ్ధిదారులందరికీ పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఆదివారం 50వ డివిజన్‌లో కొత్తగా మంజూరైన పింఛన్లు లబ్ధిదారులకు కార్పొరేటర్ సత్యబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫించన్ రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కులని, వాటిని హరించే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు కారణాలతో వద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు నిలుపుదల చేయడం అన్యాయమని అన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లపై వైసీపీ నాయకుల పెత్తనాన్ని పెంచి ప్రతిపక్ష సభ్యుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను ముఖ్యమంత్రి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల పంపిణీలో స్థానిక ప్రజాప్రతినిధులు సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ ద్వారా పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌ను ఈ సందర్భంగా కోరారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని వైసీపీ పార్టీ ప్రచార కార్యక్రమంగా మార్చి రాజకీయం చేయడం శోచనీయమన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేలండర్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెలక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.నాగసాయి, రాష్ట్ర సెక్రటరీ కిషోర్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు వి.వి.సత్యనారాయణబాబు, కార్యదర్శి జైపాల్, కోశాధికారి వెంకన్న, సిటీ అధ్యక్షులు రవీంధ్ర, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.